వేసవిశాలపు సాయంత్రం చల్లని గాలి వీస్తోంది. మందమందంగా వస్తూన్న ఆ గాలి మనస్సుకి ఒక విధమైన ప్రశాంతత నిస్తోంది. డాబా మీద కూర్చుని ఉన్నారు కావేరి, పద్మ, శశి, లక్ష్మి.

"మన చదువు అయిందికదా ! తరువాత మీరంతా ఏం చేస్తారు ?" అంది పద్మ రుమాలు మడతలు విప్పి మళ్లీ మడత పెడుతూ.

"నాకు క్లాస్ వస్తే ఎమ్. ఎస్. సి. చదువుతాను." అంది కావేరి కొబ్బరి యీనె నోట్లో పెట్టుకుంటూ.

"పోవే పెద్ద. నీకు క్లాసు రాకపోతే ఎవరికి వస్తుంది" అంటూ కావేరిని చిలిపిగా మొట్టి "ఇంక కావేరి విషయం తేలిపోయింది. మిగిలిన వాళ్లు కూడా చెప్పండి. లక్ష్మి, నువ్వేం చేస్తావు ?" అంది తను పెద్ద నాయకురాలిలా, పద్మ.

"పరీక్ష పాసైనా నేను ఇంక చదవను. మామయ్యని ఇంకా కష్టపెట్టడం నాకు యిష్టంలేదు. ఏదైనా ఉద్యోగం కోసం ప్రయత్నిస్తాను" అంది లక్ష్మి తలొంచుకుని.

"నువ్వే, శశీ ?" అంది కావేరి.

"దాన్నెందుకు అడుగుతావు ? ఎలాగూ ఎంగేజ్డ్ ఎప్పుడూ ఒకటే ఆలోచన. పర

ధ్యానం. తనువిక్కడ, మన సక్కడ. అదిగో చూడు మేఘాలవైపు చూస్తోంది, మధు దగ్గర్నుంచి ఏదైనా సందేశం మోసుకు వస్తుందనేమో! అదిగో సిగ్గుపడిపోతూంది. బుగ్గలు కెంపుల్లాగ అయిపోయాయి" అని పద్మ అంటూంటే అందరూ నవ్వారు శశి దగ్గరున్న పుల్ల తీసుకు పద్మని కొట్టింది. పద్మ అల్లరిగా "అవునే శశీ, మొన్నను కెమిస్ట్రీ ప్రాక్టికల్సులో ఇచ్చిన మిక్స్చరు ఏమిటో సరిగ్గా వ్రాసి వచ్చావా లేక మధు అని వ్రాసి వచ్చావా? ఎగ్జామినర్ అర్థంకాక చస్తాడు" అంది శశి కూడ నవ్వేసింది.

"అందరినీ అడిగావు నువ్వేం చేస్తావో చెప్పలేదు" అంది లక్ష్మి.

"నేను క్లాస్ వస్తే ఎస్ ఎస్ సి. లేకపోతే తింటూ, హాయిగా కథలు వ్రాసుకుంటూ ఇంట్లో కూర్చోవడం" అంది తేలిగ్గా

"మనం వెంటనే కాకపోయినా ఇంక కొన్ని రోజుల తరువాత అయినా నిజ జీవితంలో ప్రవేశించాలి కదా జీవితంలో వివాహం తప్పనిసరి కదా పెద్ద మాటలు ఉపయోగిస్తున్నాను అనుకోవద్దు మీరు ఎలాంటి పార్టనర్‌ని కోరుకుంటారు? ఎలాంటి జీవితం మీ కలలో ఉంది. చెప్పండి పద్మా, నువ్వు చెప్పు" అంది కావేరి.

"ఊహూ నేను కాదు ముందు లక్ష్మి నువ్వు ముందు వర్ణించవే నీ వూహాసుందరుడిని" అంది

"నాకేం ఎక్కువ కోరికలు లేవు ఎక్కువ అందమైనవాడు అక్కరలేదు. వికారి కాకపోతే చాలు నాకంటే ఎక్కువ చదువుకు న్నుండాలి. డబ్బు, హోదా లేకపోయినా నన్ను ప్రేమగా చూడడం కావాలి అత్త మామలు, ఆడబడుచులు ఉండకూడదని నేను అనను. సమిష్టి కుటుంబంలో వ్యక్తి అయినా ఫరవాలేదు. నేను సద్దుకు పోగలను. నన్ను మాత్రం అతను చాలా ప్రేమగా చూడాలి" అంది లక్ష్మి.

"అబ్బ ఎంత సులువుగా తేల్చిపారేశావ్! శశీ నువ్వు చెప్పు." అని "నాకు తెలుసులే, ఇప్పుడు మధుగారి రూప గుణ చిత్రణ జరుగును" అంది.

"అలా అయితే నేను చెప్పను బాబు" అంది శశి.

"అనను మహాతల్లీ. ప్రారంభించు."

పద్మ అన్నట్లే శశి మధుని మనస్సులో ఉంచుకుని చెప్పింది

"అందగాడు కాకపోయినా ఫర్వాలేదు."

"అవును, మధు అంతేగా మరి"—పద్మ.

"పెద్ద ఉద్యోగస్తుడై ఉండాలి...."

"డాక్టరండూ!"—పద్మ

"నేను అతడిని ప్రాణాధికంగా ప్రేమిస్తాను. అతడు కూడా నన్ను అలాగే ప్రేమించాలి"

"తథాస్తు!"—పద్మ.

"ఎక్కువ డబ్బు లేకపోయినా ఫరవాలేదు. అంతే! అంతకంటే నాకు యింకేమీ అక్కర లేదు."

"అవును. డబ్బు లేకపోయినా బాధలేదు. గాలి భోంచేస్తూ, పబ్లిక్ గార్డెన్సులో డ్యూయట్లు పాడుకుంటూ బ్రతుకుదురు గాని" అంది పద్మ.

"నువ్వు అలాగ ఏడిపిస్తావనే నేను అసలు చెప్పనన్నాను" అంది శశి బుంగమూతి పెట్టి.

"ఫరవాలేదులే, చెప్పేశావుగా! మధుని ఇంకొంచెము వర్ణించకపోయావా, వినేవాళ్లము. భయపడ్డావేమిటి, ఏడిపిస్తానని!" అని "కావేరీ, నీ వంతు వచ్చింది" అంది పద్మ.

"నాకు చాల ఆశలున్నాయి భావిజీవితం గురించి" అంది కావేరి.

"అన్నీ బయట పెట్టచ్చు. ప్రవేశ రుసుము లేదు" అంది పద్మ.

"నా కాబోయే భర్త మంచి అందగాడై ఉండాలి. బాగా చదువుకున్నవాడై ఉండాలి. చదువు అంటే డిగ్రీలు మాత్రమే కాదు. అన్ని విషయాలూ తెలిసిన విజ్ఞాని అయివుండాలి నా ఇష్టాలని అతను వ్యతిరేకించ కూడదు. అలా అంటే నేను అతనికి యిష్టంలేని పనులే చేస్తానని కాదు బట్టలు, నగలు అలంకరించుకోవడం—ఇలాంటి విషయాలలో ఆజ్ఞ లుండకూడదు తన నేస్తాలు నా ఫ్రెండ్ అని కాక, వాళ్లు మా యిద్దరికీ స్నేహంగా ఉండాలి. సినిమాలకీ, షికార్లకీ భార్యని వెంటబెట్టుకుని వెళ్లడానికి చిన్నతనం ఫీలయ్యే వాడు నాకు వద్దు."

"హియర్, హియర్"—పద్మ

"నా అభిప్రాయాలని అతడు గౌరవించాలి. నేనూ అతడి అభిప్రాయాలని గౌరవిస్తాను. కళా హృదయం కలవాడై ఉండాలి కళలలో ప్రవేశం లేకపోయినా, కనీసం కళని సొత్తు చేసుకున్నవారిని గౌరవించగలగాలి మొత్తానికి అతడు అన్నివిధాలా అనుకూలుడై ఉండాలి"

"మాకు అందమైన బంగళా, కారు ఉండాలి. ఇంటిముందు అందమైన పూలతోట ఆ తోటలో మొక్కలమధ్య పడుకుని, ఒక ట్రాన్సిస్టర్ పెట్టుకుని, సన్నగా సంగీతం వింటూంటే ఎంత బాగుంటుంది!"

"చాల బాగుంటుంది. కాని చిన్న సవరణ ట్రాన్సిస్టర్ ఏమిటీ అపశ్రుతిలాగ? నీ ఒళ్లో అతను పడుకుని, నీ ముఖంలోకి చూస్తుంటే అతని జుట్టులోకి వేళ్లు దూర్చి, పీకుతూంటే ... సారీ మృదువుగా .... కోయిల పాటలు వినిపిస్తుంటే ఎంత మధురంగా ఉంటుంది! ఏమంటావు?

"సరేలే, ఇంక నువ్వే మిగిలావు. చెప్పు."

"తప్పదా? చెబుతాను. కాని నేను చెప్పబోయేది మీ దృశ్యాలంత సుందరంగా ఉండదు. సరే, నా వూహాసుందరుని వయస్సుతో నాకు నిమిత్తంలేదు. ఒక భార్య చనిపోయినవాడైనా ఫరవాలేదు పిల్లలు లేకపోతే సరి. ఇంకా ప్రేమగా చూస్తాడు నన్ను. డబ్బు మాత్రం పుష్కలంగా ఉండాలి. పెద్ద మేడ, కారు, తోట .... "

"ఆయనని తప్ప మిగిలినవన్నీ చెబుతున్నావు. నువ్వు పెళ్లాడబోయేది ఆయననా, ఆయన బంగళానీ, కారునీనా?"

"ఆయన డబ్బుని. ఇంక ఆయనంటావా? ఎలా ఉన్నా ఫరవాలేదు. కాని ఒకలాగుంటే మంచిది. లావుగా ఉండాలి. పెద్ద బొజ్జ ఉండాలి. నేను సన్నంగా ఉన్నాను కదా, 'ఆపోజిట్స్ ఎట్రాక్ట్' అంటారుగా. మనకు లేనివి ఎదుటివాళ్లల్లో చూసి ఆనందించడానికి బట్టతల, గుండు అయినా ఫరవా లేదు"

"నువ్వు నిజం చెప్పడంలేదే పద్మా!" అంది కావేరి నవ్వాపుకుంటూ

"ఏం చేస్తాం! ఒక్కొక్కసారి నిజం అబద్ధం కంటె బాధగా ఉంటుంది. సర్లే, ఎక్కడిదాక వచ్చాం? జుట్టు వర్ణన అయింది కదూ! బుగ్గ మీసా లుంటే బాగుంటుంది. ఎర్రగా ఉన్న పెద్ద కళ్లూ, బుంగమీసాలు ఉన్న వాళ్లని చూస్తే నాకు మహా సరదా. అలాంటివాడి పక్కన నడుస్తూంటే ఎవరూ మనవేపు కన్నెత్తయినా చూడరు. నామాట వేద వాక్యంగా పాటించాలి. అంత పెద్దవాడికి తల్లిదండ్రులు లుండరు, కనుక అత్తమామల యిబ్బంది ఉండదు. ఎలా ఉంది మన పిక్చరు? మీకు నచ్చదు. ముందే చెప్పానుగా!" అంటూ మూతి ముడుచుకుంది పద్మ.

"చాల బాగుందే బాబు. బట్టతల వాడినే చేసుకుంటావో. బుంగ మీసాలవాడిని చేసుకుంటావో చూస్తాంగా" అంది లక్ష్మి.

"అందరమూ చెప్పుకున్నాం. అలా మనం కోరుకున్నవాళ్లం లభించాలని దేవుని ప్రార్థించుదాం. మనలో ఏ ఒకరి పెళ్లి జరిగినా అందరమూ తప్పక అటెండ్ అవాలి. అలా గయినా అప్పుడప్పుడు మనం కలుసుకోవడం జరుగుతుంది నేను మిమ్మల్ని ఎప్పుడూ మరిచిపోను తరుచు కలుసుకునేందుకు వీలు లేక పోయినా మనం ఉత్తరాలు వ్రాసుకుంటూనే ఉందాం. విడిపోవద్దు" అంది కావేరి.

"ఓ పని చేద్దాం కావేరీ మనం విడిపోకుండా ఉండాలంటే మనం వియ్య మందుదాం. మా అబ్బాయికి మీ అమ్మాయి నిచ్చి పెళ్లిచేద్దాం" అంది. పద్మ అల్లరిగా.

"అలాగే ముందు నువ్వు అబ్బాయిని కను".

చీకటి పడడంవలన యింక ఇళ్లకి బయలుదేరారు ఆ మర్నాడుతో వాళ్లు ఎవరి వూళ్లకు వాళ్లు వెళ్లిపోతారు అంతవరకూ ఆనందంగా నవ్వులతో కబుర్లు చెప్పుకున్న అందరి ముఖాలని విచారం క్రమ్ముకుంది. అన్ని విషయాలని తేలికగా తీసుకునే పద్మకి కూడ కన్నీళ్లు ఆగలేదు. కన్నీటితో వీడ్కోలిచ్చుకున్నారు.

వెన్నెలలో పడుకున్న కావేరి మనస్సునంతా స్నేహితురాళ్లు ఆక్రమించారు తాము నలుగురూ ఎంత స్నేహంగా ఉండేవారు కాలేజిలో చాలమంది అమ్మాయిల అసూయకి కారణమైంది తమ స్నేహం. అందరిలోకీ పద్మ అల్లరిది. దానికి నవ్వడమే కాని, జీవితంలో దుఃఖం తెలియదేమో!! లక్ష్మి నెమ్మదస్తురాలు. శశికి ఎప్పుడూ మధు ఆలోచనే. దానిని తాము ఎంత ఏడిపించేవారని! పాత సంఘటన ఒకటి గుర్తుకి వచ్చింది కావేరికి. సంవత్సరం క్రిందట సందేహాలు తీర్చేందుకు తెలుగు టీచర్ యింటికి వెళ్లారు అందరూ. ఎవరికి తెలియనివారు అడుగుతున్నారు. "మధూ" (శబ్దం) సాధించడం ఎలాగండి?" అని అడిగింది శశి. అందరూ పక్కున నవ్వేశారు. అనుకోకుండా అడిగినది యిలా దారితీసింది కదా అని శశి సిగ్గుపడిపోయింది. టీచర్ తెల్లబోయారు. ఆమె దగ్గర చనువు కనుక పద్మకి చెప్పక తప్పలేదు. శశి కాబోయే శ్రీవారి పేరు మధు అని. ఆమె నవ్వేసి "ఇప్పటినుంచి ఒద్దమ్మా. తరువాత సాధించుదువుగాని" అనేశారు. శశి మధుని పెళ్లి చేసుకుంటుంది. కోరినవాడు లభించడంవలన దాని జీవితం ఆనందమయ మవుతుంది. మరి తన జీవితం ఎలాగుంటుందో! తనకేం, ఇంతవరకూ

45 వ పేజీ చూడండి

కన్నెలకలలు

19 వ పేజీ తరువాయి

తను సుఖాన్నే అనుభవించింది. తనని ప్రేమించే అమ్మా, నాన్న, తమ్ముడు, చెల్లెలు ఉన్నారు. తమ అవసరాలకీ సరిపడ్డ డబ్బుంది తనకి దేవుడు అందమూ, చదువూ కూడా యిచ్చాడు. తను ఎం ఎస్ సి చదువుతుంది అప్పుడు తన కలలలోని రాజకుమారుడు కనిపిస్తాడు ప్రేమ.. ఫలితం పెళ్లి. ఈ ఆలోచనతో కావేరి సిగ్గు పడింది. కళ్లు మూసుకుని నిద్రకి ఉపక్రమించింది.

* * *

కావేరి, పద్మ, లక్ష్మి, శశి నలుగురు బి. యస్సీ పరీక్షకి వెళ్లారు నలుగురూ మంచి స్నేహితులు నాలుగు సంవత్సరాల కాలేజీ జీవితం ఒకే మాటగా ఆనందంగా నాలుగు క్షణాలలాగ గడిపేశారు ఇప్పుడు విడిపోయారు అందరూ తలో వూరూ కావడంవలన పవిత్రమైన కన్నె మనసుతో ఏవేవో కోరుకొన్నారు కలలుకన్న వ్యక్తితో భావి జీవితం పరచిన పూల పానుపులాగా ఉంటుందని ఆశించారు. అవి ఎంతవరకూ తీరుతాయో !

* * *

సెలవు లయ్యాయి పరీక్షా ఫలితాలు వచ్చాయి. కావేరి, పద్మలకి ఫస్టు క్లాసు వచ్చింది లక్ష్మి, శశి పాసయ్యారు. సెలవలలో కావేరి తల్లి చనిపోయింది. జీవితంలో తనకి అన్నీ ఉన్నాయి అనుకున్న కావేరి జీవితంలో తీరని లోటే జరిగింది అందుకని కావేరి చదువుకు స్వస్తి చెప్పవలసి వచ్చింది పద్మ అనుకున్నట్లే ఎమ్ ఎస్ సి లో జాయినయింది తన కాబోయే భార్యకి అంతకంటే చదువు అనవసరమని గ్రహించిన మధు శశిని చదువు మానేయమన్నాడు లక్ష్మి తన మామయ్య పట్టుదల వలన బి ఇడి కి వెళ్లింది.

* * *

సాయంసమయం అప్పుడే పని ముగించుకుని కావేరి డాబామీదకి వచ్చింది అస్తమిస్తున్న సూర్యుడి కాంతిలో కొబ్బరాకులు తమాషాగా మెరుస్తున్నాయి కావేరి మనసు పలువిధాలైన ఆలోచనలతో నిండిపోయింది అమ్మ బ్రతికుంటే తను తప్పకుండా ఎమ్ ఎస్ సి చదువుతూండేది ఎక్కువ చదువుకోక పోయినా అమ్మకి చదువంటే చాలా యిష్టం. భర్తా, పిల్లలూ లేని మేనత్త వచ్చి తమ దగ్గరే ఉంటుంది తన తమ్ముడూ, చెల్లెలూ యింకా చిన్నవాళ్లు వాళ్ల జీవితాలు ఎలా ఉంటాయో ! "అసలే బాధలో ఉన్నావు చదువులో ప్రవేశిస్తే బాధని కొంతవరకూ మరచిపోవడానికి అవకాశం ఉంటుంది" అంటూ వ్రాసింది పద్మ కాని, తను యిలాంటి స్థితిలో తండ్రినీ, చెల్లెలునీ, తమ్ముడిని వదిలి ఎలా వెడుతుంది ! క్రిందటి సంవత్సరం ఇదే రోజులలో తామందరూ తమ కోరికలని బయ పెట్టుకున్నారు ఇప్పుడు వాళ్లంతా ఏం చేస్తుంటారో ! నాన్నగారు తనకీ పెళ్లి చేసెయ్యాలనుకుంటున్నారు. వారం రోజుల క్రిందట తనను చూసుకుందుకు వచ్చిన రఘు లెక్చరరుట తను తల ఎత్తి అతనిని చూడలేకపోయింది. చివరని వెళ్లిపోతుంటే చూసింది అందగాడే ! సరిగ్గా అతనూ అప్పుడే వెనక్కి తిరిగి చూశాడు. తను సిగ్గుతో మొగ్గే అయింది. కావేరి పెదవులు మెల్లిగా విచ్చుకున్నాయి ఈ ఆలోచనలతో !

"అక్కా, నాన్నగారు పిలుస్తున్నారు" అంటూ రవి పిలిచేసరికి, ఆలోచనలలోంచి యీ లోకంలోకి వచ్చిపడింది క్రిందకి దిగి వచ్చింది కావేరి నాన్నగారు ఆరుబయట కూర్చుని ఏదో ఆలోచిస్తున్నారు. ప్రక్కనే టేబుల్ దగ్గర ఆరోజు పేపర్, ఒక కవరూ ఉన్నాయి. "పిలిచారుట, ఎందుకు నాన్నగారూ ?" అంటూ వచ్చింది కావేరి. "అలా కూర్చో అమ్మా మొన్నను నిను చూసుకుందుకు వచ్చారు చూడు, వాళ్ల దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. అతనికి నువ్వు నచ్చావు నీ అభిప్రాయం చెబితే, నేను వెళ్లి మిగిలిన విషయాలు మాట్లాడుకుని నిశ్చయం చేసుకుని వస్తాను" అన్నారు కావేరి మాట్లాడలేదు. సిగ్గుపడకమ్మా నీకు ఇష్టంలేనిది చెయ్యను నీ అభిప్రాయం చెప్పు మీ అమ్మ బ్రతికివుంటే ఆమే అడిగేది. కాని ఆమె లేదు నాకు చెప్పకపోతే ఎలాగ ?" అంటూంటే ఆయన కళ్లు చెమర్చాయి కావేరికి తల్లిమాట వచ్చేసరికి చెప్పలేనంత దఃఖం వచ్చింది. "మరి నేను మిమ్మల్ని విడిచిపెడితే ఎలాగ ? చెల్లెలూ, రవీ ఎలా ఉంటారు" ? అంది.

"ఇవాళో, రేపో నువ్వు ఇంకొక చోటికి వెళ్లవలసినదే అదెలాగూ తప్పదు. రవి, ఉష, నేను, అత్త ఉంటాము మీ ముగ్గురినీ చదివించి మంచిగా జీవితంలో స్థిరపడేటట్లు చేయవలసిన బాధ్యత తండ్రిగా నాకుంది నువ్వు మాకోసమని ఎల్లకాలం యిక్కడ ఉండిపోయినా మాకు సంతోషంగా ఉండదు అందుకని చెప్పు, అతను నీకు నచ్చాడా ?" ఇష్టమే నన్నట్లుగా తల వూపింది కావేరి.

తను కోరుకున్నట్లు అందమైనవాడు, చదువుకున్నవాడు దొరికాడు ఇక అతని హృదయ మెలాగుంటుందో ! అతడు మంచివాడు కాదు అనుకుందుకు కావేరి మనసు అంగీకరించలేదు ఆరాత్రే కావేరి తన స్నేహితురాళ్లు అందరికీ యీ విషయం తెలుపుతూ ఉత్తరాలు వ్రాసింది చివరికి "మునుపు మనం ఒప్పందాలు చేసుకున్నట్లు నా పెళ్లికి మీరందరూ రావాలనే మీకు ముందుగా తెలియపరుస్తున్నాను" అని వ్రాసింది

కావేరి పెళ్లి అతి వైభవంగా జరిగింది పద్మ, శశి, లక్ష్మి అందరూ వచ్చారు ఈవిధాన అందరూ కలుసుకుని ఒకరి మంచి చెడ్డలు ఒకరికి చెప్పుకున్నారు

* * *

"కావేరీ !" అని అరిచాడు రఘు రూములోంచి.

"వస్తున్నా !" సమాధాన మిచ్చింది కావేరి వంటయింట్లోంచి

"కావేరీ !" ఈసారి యిల్లంతా మారు మ్రోగింది అరుపుతో

చేతులు తుడుచుకుంటూ వచ్చి, "ఎందుకు అంత గట్టిగా అరుస్తారు ?" అంది నవ్వుతూ

"ఇంకా అరుస్తారు అంటూ అడుగుతున్నావు ! అసలు నీకు వినబడుతోందా నేను పిలిచింది ! చేతిలో ఓ పుస్తకము పెట్టుకు కూర్చుంటే మొగుడనేవాడు ఒక డున్నాడని కూడ గుర్తుండదు నా పెన్నేది ! కనబడడంలేదు. ఇందాకటి నుంచి వెతుక్కు చస్తున్నాను. కట్టుకున్న పెళ్లానివి గదా. వచ్చి వెతకక్కరలేదూ !" కావేరి కళ్లు నీళ్లతో నిండిపోయాయి. మారు మాట్లాడకుండా వెతకడం ప్రారంభించింది. రఘు క్రిందటిరోజు వేసుకున్న షర్టుకే ఉంది పెన్ను ! పెన్ను తీసుకుని వెళ్లిపోయాడు భారంగా నిట్టూర్చి వంటింటి వేపు కదిలింది కావేరి

* * *

"ఇదేవిటి ? కూరే ! నేనేం రాక్షసుడి ననుకున్నావా ? ఇంత కారం పోశావు ! ఇది చారా, ఉప్పు కషాయమా ? ఏమైనా అంటే గంగాభవాని రెడీగా ఉంటుంది. ఛీ ఇది కొంప కాదు. నరకం" అంటూ పళ్లెం తోసేసి విసురుగా లేచిపోయాడు మాస్టర్ ఆఫ్ సైన్స్ రఘు ! బెదురుతున్న పెద్ద కళ్లు నీళ్లతో నిండగా, అలాగే నిలుచుండిపోయింది కావేరి. అంత కోపమేమిటి మనిషికి ! తనకు మునుపు వంట చేయటం రాదు. ఇప్పుడు నేర్చుకుంది. అక్కడికీ ఎంతో జాగ్రత్తగా, భయపడుతూ చేస్తోంది. ఎప్పుడయినా చిన్న పొరపాటు జరిగితే క్షమించలేడు. చేసిన పొరపాట్లు క్షమించడమా ! పెళ్లయిన కొత్తే భార్యని సుఖపెట్టి తను సుఖపడవలసిన కాలం. ఎప్పుడూ ధుమ ధుమలే ! ఏమీ సరదాలే లేవు ఎంతసేపూ తను పిక్చరుకి తిరగడమే కాని, భార్య కూడ మనిషే ఆమెకు సరదాలు ఉంటాయి అన్న ఆలోచనే లేదు. అతను సరదాగా ఉన్నప్పుడు, తను కూడ నవ్వుతూ ఏమైనా అంటే యిట్టే సీరియస్ అయిపోతాడు. కోపం ఎప్పుడూ ముక్కుమీదే ఉంటుంది. ఎలాగో ఈయనతో మంచి అనిపించుకోవడం ! బ్రతికున్నంత కాలమూ అనుభవించడమే. మంచి భర్త దొరకడ మనేది ఎంత అదృష్టవంతులకి ! కావేరికి అన్నం తిన బుద్ధికాలేదు. వచ్చి పక్కమీద పడుకుని దిండులో ముఖం దాచుకుంది. దిండు ఆమె కన్నీటితో తడిసింది

వెనుకటి కెవరో ఒకాయన రూపవతిని వివాహమాడి, భార్యా రూపవతీ, శత్రు అని ఒక కన్ను పొడిచేశాడుట ఏకాక్షీ, లోకసంచారీ అని రెండవ కన్ను కూడ పొడిచేసి గుడ్డిదాన్ని చేసి కూర్చోపెట్టాడుట అలాగే ఉంది మన యువకుల భావాలు నలుగురిలో గొప్పగా "నా భార్య బి ఏ" అని చెప్పుకుందుకు చదువుకున్న భార్య కావాలి. ఇంట్లో ఆమె చదువుని వీలైనన్ని సూటి, పోటీ మాటలతో గాయపరుస్తారు ! చదువుకున్న భార్య కావాలనడం ఎందుకూ, మాటిమాటికి ఆమెని కించపరచడ మెందుకు !

* * *

"ఈరోజయినా మధు దగ్గరినుంచి ఉత్తరం

వచ్చేవారం ప్రారంభం!

నా డైరీలో ఒక పేజీ

రచన:

ముప్పాళ రంగనాయకమ్మ.

రావాలి. పెలరోజు లయింది ఉత్తరం వచ్చి. ఎప్పుడు ఇంత ఆలస్యం చెయ్యలేదే. అనుక్షణం నిన్నే తలుస్తూ ఉంటాను అంటూ వ్రాసే మధు లనని మరిచి పోయాడా ? ఊహు అదెప్పటికీ జరుగదు తీరికలేక వ్రాసిఉండడు ఒకవేళ ఒంట్లో బాగలేదేమో ! భగవాన్ ! నా మధుకేం లేకుండా ఆరోగ్యంగా, ఆనందంగా ఉంచు'' అంటూ శశి ఎదురుగా ఉన్న

కన్నెల కలలు

ఏడుకొండలవాని పటానికి మొక్కింది ''పోస్టు !'' అన్న కేకతో అతృతగా పరిగెత్తింది ఒక కవరు లందించాడు పోస్టుమాన్ అది మధు దగ్గర్నించి కాదు ! పద్మ దగ్గర్నుంచి తను బాగ చదువుతోం దిట, కావేరి దగ్గర్నుంచి ఉత్తరాలు లేవుట, అంత

ఊపిరి తిరగనీయకుండా బాధించే పొడి దగ్గుకు

త్వరితమైన, నిశ్చయమైన గృహస్థ నివారిణి

Alembic గ్లైకోడిన్ టెర్ప్ వసాకా

GTV-733

కన్న విషయాలు ఏం లేవు. కావేరి భర్త దానిని ప్రేమగా చూడడంలేదుట. తన విషయం అలాగ కాదు మధు తనని ప్రాణం కంటె ఎక్కువగా ప్రేమిస్తాడు ఇంక నెం రోజులలో స్వదేశానికి తిరిగి వస్తాడు తనను చేపడతాడు తన జీవితం సుఖ మయ మవుతుంది. తనకంటె అదృష్టవంతురా లుండదు'' ఇట్లా తలపోస్తూ శశి ఎదురుగా టేబిల్ మీదున్న మధు ఫోటో కేసి చూసింది. విశాలమైన నుదురూ, చిన్నవైనా సూటిగా చూస్తున్న కళ్ళూ, కొంటెగా నవ్వుతున్న పెదవులూ మధు తనని చూసి నవ్వుతున్నట్లనిపించింది శశికి. చేతులలో దాచేసుకుంది ముఖాన్ని.

* * *

''సీతా ఇది విన్నావా ? మన మధు అక్క డెవరో అమ్మాయిని రిజిస్టర్ మారేజి చేసుకున్నా డుట'' అని తండ్రి గాభరాగ తల్లితో అనడం, పక్క గదిలోనే మంచంమీద పడుకుని పుస్తకం చదువుకుంటున్న శశి వింది. ఒక్కసారి గుండె ఆగిపోయినట్లయింది.

''అవేం మాటలండీ ? ఇలాంటి లేనిపోని వార్తలు ఎవరో మీకు అందిస్తూ ఉంటారు'' అంటూంది తల్లి.

''అబద్ధమయితే నే నెందుకు చెబుతాను ? నాకేమైనా శుభవార్తా యిది ? మన రామారావు గారి అబ్బాయి అక్కడే చదువుతున్నాడు అతను చదువు పూర్తయి తిరిగి వచ్చాడు అతనే చెప్పాడు తను వెళ్లాడుట కూడ పెళ్లికి ఫోటో కూడా తెచ్చి చూపించాడు ఇదుగో చూడు'' అంటూ శశి తండ్రి ఫోటో చూపించారు

''దుర్మార్గుడు అతడు చేసుకుంటా నన్నాడని ఎదిగిన పిల్లని ఇంట్లో కూచోబెట్టుకున్నాము. అందుకే నేను ముందే మొత్తుకున్నాను దేశంకాని దేశం పోతున్నాడు, ఎవరిని తీసుక వస్తాడో పెళ్లి చేసి మరీ పంపండని నామాట విన్నారుకాదు'' అంది ఆవిడ కన్నీళ్ళు తుడుచుకుంటూ

''పిచ్చిదానా, పెళ్లిచేసి పంపిస్తే మాత్రం ఇలాంటి సుబుద్ధి పూరుకుంటాడా ? పెళ్లయ్యాక యిలా చేస్తే మరీ బాధ ఇదీ మంచికే అయింది. ముందే తెలిసింది అతగాడి బుద్ధి ''

శశి యింక ఉండబట్టలేక పోయింది ''ఏం జరిగింది నాన్నా ?'' అంటూ వచ్చింది గాభరాగ.

''ఏం జరగకూడదో అదే జరిగింది మన మధు సూధనుడు అక్కడ ఒక గోపికను పట్టాడుట'' అన్నారు ఆయన

''నేను నమ్మను నాన్నా మధు అలాంటివారు కాదు '' అంది శశి

''ఇంక నమ్మకేం చేస్తావు ? ఇదిగో ప్రత్యక్ష నిదర్శనం చూడు'' అంటూ ఫోటో యిచ్చారు

మధు నవ్వుతూ నుంచుని ఉన్నాడు అతడి పక్కనే ఒక ఆంగ్ల యువతి ! ఇద్దరూ చేతులు కలుపుకు నుంచున్నారు. శశికి ప్రపంచం అంతా తల్లక్రిందులైనట్లయింది గదిలోకి పోయి తలు పులు వేసుకుని ఏడుస్తూ కూర్చుంది మధు ఎంత మోసం చేశాడు ! తన కలలన్నీ కల్లలే అయిపో యాయి. తనంటే ఇష్టంలేనివాడు తనకి అంత ప్రేమగా ఎందుకు ఉత్తరాలు వ్రాయడం ! తనని వివాహం చేసుకునేందుకు ఎందుకు అంగీకరించడం మగబుద్ధి ! నమ్మించి గోతిలో తోశాడు. తన ఆశ లన్నీ అతనిమీదే పెట్టుకు జీవిస్తూంటే, అతడు

సులువుగా కాదనేశాడు కాని, తన మనస్సులోంచి అతని రూపాన్ని అంత త్వరగా తను తుడిచేసుకోగలదా! శశి మనస్సు అల్లకల్లోలమె పోయింది.

తరువాత ఇంకో సంబంధం చూసి త్వరలో శశికి పెళ్లి చెయ్యమని తొందరచేసింది తల్లి శశి అసలు యింక పెళ్ళే చేసుకోనని చెప్పింది "పెళ్లి లేకుండా ఇలాగే ఉండిపోతావా ? ఒక సంబంధం తప్పిపోతే ఇంక పెళ్ళే చేసుకోకుండా ఉంటారా యేం ?" అంది తల్లి కోపంగా.

"దాని మనస్సు బాగా గాయపడింది ఇప్పుడు నువ్వేం అనకు దానిని కొంతకాలం పోనీ స్థిమిత పడుతుంది" అన్నారు తండ్రి.

చోటు మారిస్తే కొంతవరకూ మరవగలదేమోనని శశిని ఆమె పిన్ని యింటికి పంపించారు సెలవలవగానే శశి తను గ్రామసేవిక ట్రెయినింగ్‌కి వెడతానని గట్టిగా చెప్పింది తండ్రికి తండ్రి అభ్యంతరం చెప్పలేదు ట్రెయినింగ్ అయిన వెంటనే అరకు లోయలో గ్రామసేవికగా నియమించారు.

*　　*　　*

జీవితం నిస్సారంగా గడిచిపోతూంది. పల్లె ప్రజల మధ్య జీవితం కొత్తగా ఉంది శశికి రోజూ పొద్దున్నే బయలుదేరి దగ్గరి పల్లెలకి నడచివెళ్లి అక్కడి ప్రజలకి చదువు ఎంత అవసరమో, పొదుపుతనం ఎలా అలవరచుకోవాలో, ఆరోగ్యం గురించి తీసుకోవలసిన జాగ్రత్తలూ, కుటుంబ నియంత్రణం ఎంత మంచిదో అన్నీ చెప్పాలి అమాయకు లనుకున్న పల్లె ప్రజలలో చెప్పినది శ్రద్ధగా వినేవారుంటారు అర్థంకాక విస్మయంతో చూసేవారుంటారు. చెప్పినది వినడం మాని ఆమె వేషభాషలని పరీక్షగా చూసేవారుంటారు. ఒకసారి ఒక ఉత్కళ మహిళ "మీకు పెళ్లయిందా ?" అని అడిగింది శశి బిత్తరపోయి, తేరుకుని "లేదు" అని చెప్పింది. "ఎందుకు పెళ్లి చేసుకోలేదు ? నీ ఆలనా, పాలనా చూసే పెద్దవాళ్లు లేరా ? ఇలా వూరూరూ పట్నుకు తిరగకపోతే పెళ్లి చేసుకోరాదూ? " అంది శశి సమాధానం చెప్పలేక వూరుకుంది

ఒకరోజు శశికి బరువైన కవరు వచ్చింది అది లక్ష్మి దగ్గర్నుంచి. ఆత్రంగా కవరు చించి లోపలి కాగితలు తీసి చదువ నారంభించింది

"నా గురించి నువ్వు విని చాలకాల మయింది కదూ! ఆరునెల లయిందనుకుంటాను మనం విడిపోయిన కొత్తలో లాగ అంత తరుచుగా ఇప్పుడు ఉత్తరాలు వ్రాసుకోవడంలేదు వీలు పడదు కూడాను అప్పుడయితే బరువు, బాధ్యతలు లేక హాయిగా విహరించే పిట్టల లాంటి జీవితాలు మనవి ఇక ఇప్పుడా, ఎవరి బాధలు వాళ్లకున్నాయి నా జీవితం గురించి తెలుసుకోవాలని నీకు కుతూహలంగా ఉంటుంది కదూ. అందుకే నా గురించి అంతా వ్రాస్తున్నాను మీ దగ్గర నాకు దాపరికం లేదుగా!

అమ్మా, నాన్నా లేపోయినా నన్ను పెంచి, చదువు చెప్పించిన మామయ్య భారం త్వరలోనే తీర్చాలని నేను బి యిడి కి వెళ్లాను ట్రెయినింగ్ అవుతూనే మా వూర్లోనే ఉద్యోగం అయింది వచ్చిన జీతమంతా మామయ్యకే ఇచ్చేస్తున్నాను మామయ్యకీ బరువుగా లేను అనే తృప్తి ఉండేది నాకు. ఒకరోజున మామయ్య నన్ను పిలిచి "చదువుకున్నావు. ఉద్యోగం చేస్తున్నావు. బాగానే ఉంది. ఇంక గృహస్థాశ్రమం స్వీకరించాలి కదా. ఏ వయస్సులో ముచ్చట ఆ వయస్సులో జరగాలి నీ మనసులో ఎవరైనా ఉంటే చెప్పు. లేకపోతే నేను ప్రయత్నాలు చేస్తాను" అన్నారు మనసులో ఎవరైనా ఉంటే చెప్పాలిట! మామయ్య సహృదయానికి మనస్సులోనే జోహారు లర్పించాను. ఎంతమంది తల్లితండ్రులు తమ పిల్లలని అడుగుతారు యీ ప్రశ్న ? చిన్నప్పుడే అమ్మా, నాన్నా చనిపోయినా, నాకు ఏ లోటూ రాకుండా సొంత బిడ్డలా చూసుకున్నారు అత్తా, మామయ్య. వాళ్ల ఋణం అసలు తీర్చుకోలేను. లోటు తెలియకుండా నన్ను పెంచి, చదువు చెప్పించి ఇంతదాన్ని చేశారు. "పెళ్లియత్నాలు చేయండి కాని మన తాహతుకు మించి ప్రయత్నించవద్దు" అని చెప్పాను.

"కొన్ని రోజుల తరువాత ఒకరోజు—ఆదివారం కనుక స్కూలు లేదు ఆరోజు నాకు బాగా గుర్తుంది మా యింటి ముందు తోటలో కూర్చుని ఉన్నాను నాకు మొక్కలంటే చాల యిష్టమని నీకు తెలుసుకదా! మా యింటిముందు చక్కటి తోట పెంచుకున్నాను. తోటే నా అభిమాన స్థలం. అక్కడ కూర్చుంటే నాకు ఎంతో మనశ్శాంతిగా ఉంటుంది. ఆరోజు కూడ అక్కడే కూర్చుని జాజులు గుచ్చుకుంటున్నాను. అక్కడికి మామయ్య, ఒక యువకుడు వచ్చారు. మామయ్య "ఇతను మిస్టర్ మూర్తి. మా ఆఫీసులో క్రొత్తగా చేరాడు అధునాతన భావాలు కలవాడు కొంచెం కవిత్వం పిచ్చి ఉంది" అని "ఈమె మిస్ లక్ష్మి టీచర్‌గా పని చేస్తూంది. నా మేనకోడలూ, కూతురూ కూడ" అంటూ పరిచయం చేశారు ఆయన ఉన్నంతసేపూ నవ్విస్తూ, నవ్వుతూ సరదాగా మాట్లాడారు ఎదుటివారికి విసుగు కలగకుండా ఇంకా వినాలనిపించేట్లు మాట్లాడారు నేను ఎక్కువ మాట్లాడననీ, ఎక్కువ నవ్వననీ మీరు అంటుండేవారుకదా ఆరోజు నేను ఎంత హాయిగా, ఎక్కువగా నవ్వానను కున్నావు ? ఆయన వెళ్ళిపోయిన తరువాత మామయ్య చెప్పారు. నా అర్హతలు విని నన్ను వివాహం చేసుకుందుకు అంగీకరించి నన్ను చూడటానికి వచ్చారుట మూర్తి! మామయ్య సంస్కారానికి నేను ఆశ్చర్యపోయాను మనకంటె ఒక తరం వెనుకవారయిన మామయ్యలో ఇంత ఉన్నత భావాలుండడం ఆశ్చర్యమేగా! పెళ్లిచూపులనే తతంగంతో యువతీ యువకులు అభిప్రాయాలు స్వేచ్ఛ ఒకరి కొకరు తెలుపుకుందుకు అవకాశం లేకుండా, అమ్మాయిని యిబ్బందిలో పెట్టి సిగ్గుతో తలెత్తకుండా చేసే ఆర్భాటం లేకుండా ఎంత సరళంగా జరిపించారు!

"ఏమ్మా, అతను నీకు నచ్చాడా ?" అని అడిగారు మామయ్య

"మరి ఆయన . " నేను యింకా ఏదో అనబోతుంటే మధ్యలోనే మామయ్య "నీకా భయం అక్కరలేదు లతనికీ నువ్వు నచ్చావు. కట్నమూ, కానుకలు అక్కరలేదు. అతనికీ వెనుక ఆస్తి లేదూ ఆప్త బంధువులూ లేరు. ఏం? నీ కిష్టమేనా ?" అన్నారు నేను అంగీకారం తెలిపాను. ఇంత సంస్కార హృదయులు నాకు లభించడం నా అదృష్టం కాదూ ?"

"నా పెళ్లికి నువ్వు కావేరి రాలేదు. పద్మ మాత్రం వచ్చింది. అది కూడ ఛాటర్ బాక్స్ కనుక బావగారిని మెచ్చుకుంది మనం కావేరి ఇంట్లో కూర్చుని భావి జీవితం గురించి కలలు కన్నాం గుర్తుందా ? అప్పుడు నేను రూపము, ధనము, చదువుతో నాకు పనిలేదనీ, నన్ను ప్రేమించేవాడు కావాలని చెప్పాను భగవంతుడు నా కోరికను తీర్చా డనుకున్నాను నేను మామూలుగానే ఉద్యోగం చేస్తున్నాను. నేను మానేస్తానన్నా, ఆయన వారించారు ఇప్పుడు నేను మామయ్య యింట్లో కాదు ఉంటున్నది నా యింట్లో! ఆయన ముఖంలో ఎప్పుడూ చిరునవ్వు చిందులాడుతూ ఉంటుంది. కోపమే లేదు. ప్రతి పనిలోనూ నాకు సాయంచేస్తా నంటారు వద్దని ఎంత చెప్పినా వినిపించుకోరు చంటి పిల్లా



ా మారాం చేస్తారు. ఆయన చక్కగా పాడ రు కూడాను. ఆయనతో వివాహ మయ్యాక ితమంటే ఏమిటో తెలిసింది ఆనందపు తులు చూపిస్తున్నారు "ఆయన" గురించి ంటే చెబుతూంది అని వినుక్కుంటున్నావా ? మంచి కోలేవాళ్లల్లో నువ్వొదానివి కనుక ుతున్నాను"

కన్నెల కలలు

"ఇన్ని మంచి గుణాలున్న ఆయనలో ఒక లోటు ఉంది ఆయన త్రాగటం అలవాటు చేసుకున్నారు చెప్పుకుందుకు సిగ్గుగా ఉంది మావయ్యకు కూడా తెలియదు ఆ సంగతి రాత్రి త్రాగి తూలుతూ వస్తారు. మర్నాడు యిలా చేయవద్దని బతిమాలితే ఎంతో బాధపడతారు నన్ను కష్టపెడుతున్నానని. ఇంక తాగనని ప్రమాణం చేస్తారు. ఒక వారం రోజుల వరకూ బాగానే ఉంటారు. మళ్లా కథ మామూలే ఏం చేయను ? అన్ని మంచి గుణాలున్న ఆయన దీనికి ఎందుకు లొంగిపోవాలి ? ఇది నా దురదృష్టం కాదూ ! కాని ఆయన ఎప్పటికయినా మారతారు ఈ దురలవాటు మానేస్తారు అన్న ధైర్యంతో రోజులు గడుపుతున్నాను భగవతుడే నామీద దయ చూపాలి

ఇప్పుడు అయిదయింది ఇంకా తెల్లవార లేదు అన్నీ వ్రాయాలి కదా అని త్వరగా లేచి వ్రాస్తున్నాను ఇంక ఇంటి . . . కి వెళ్లాలి. ఇంకొంచెంసేపటికి శ్రీవారు లేచి కాఫీ అంటూ రాగాలాపన ప్రారంభిస్తారు ఇంక ముగిస్తా. నువ్వు ఎలా ఉన్నావు ? నీ కబుర్లు వ్రాయి. నువ్వుంటున్న అరకు లోయ చాలా అందంగా ఉంటుందట కదూ. ఈ వేసంగికి అక్కడికి మకాం వేద్దాం అంటున్నారు శ్రీవారు పద్మ పరీక్షలు అయిపోయి ఉంటాయి ఈపాటికి కావేరి జీవితం మామూలే! దాని ఓపిక మెచ్చుకోవాలి అసలు మన జీవితాలే అంతేలే. ఎన్నో ఆశలు పెట్టుకుంటాం. చివరికి అన్నీ వదులుకుని లభించినదానితో తృప్తిచెంద డానికి ప్రయత్నిస్తాం.

నీ ఉత్తరం కోసం ఎదురుచూస్తూంటాను.

నీ,

లక్ష్మి"

కాగితాలు మడిచేసింది శశి తనకంటే లక్ష్మి అదృష్టవంతురాలు. ఎలాంటివాడైనా భర్తని వలచి, వలపించుకుంటోంది అతను ఆ ఒక్క దుర్గుణం కూడ వదిలివేస్తే అది ఇంకా సుఖ పడుతుంది, అనుకుంది

*   *   *

డోర్ కర్టెను పక్కకి తొలగించి, లోపలికి వెళ్లి "ఇందిరా !" అని పిలుస్తూ, ఒక కుర్చీలో కూలబడింది పద్మ "వస్తున్నా !" అంటూ ఇందిర పరిగెత్తుకు వచ్చింది వచ్చారా ? మీరు చెప్పినదానికంటె అరగంట లేటు మొత్తానికి ఇండియన్ అనిపించుకున్నారు నేను యిప్పుడే వచ్చేస్తాను" అంటూ గబగబా మాట్లాడి మళ్లీ లోపలికి తుర్రుమంది ఇందిర టేబుల్‌మీద ఉన్న పత్రిక తీసుకుని, పేజీలు తిరగవేయ సాగింది. పద్మ. అడుగుల చప్పుడు విని పక్కకి తిరిగి చూసింది. ఒక యువకుడు హడావుడిగా లోపలికి వస్తున్నాడు.. తెల్లగా ఉన్నాడు. పొడుగ్గా ఉన్నాడు నుదుటిమీద ఉంగరాల జుట్టు అందంగా పడుతూంది పద్మని చూసి లోపలికి పోబోయాడు. "వెళ్లిపోవద్దు ఉండన్నయ్యా పరిచయం చేస్తాను" అంటూ ఇందిర ట్రేలో కాఫీ, టిఫిను పట్టుకుని వచ్చింది "ఈమె మిస్ పద్మ ఎమ్. ఎస్ సి. మా లెక్చరరు ఈయన మా అన్నయ్య శ్రీధర్. అసిస్టెంటు ఇంజనీర్. ప్రస్తుతం సెలవులో ఉన్నాడు" అంటూ యిద్దరినీ పరిచయం చేసింది ఇందిర

అందరూ కాఫీ, టిఫినుకి ఉపక్రమించారు

"ఇక్కడ అసలు పొద్దుపొయ్యేదే కాదు నా అభిప్రాయాలకి తగిన స్నేహితులే లేరు మా కాలేజీలో. ఇందిర పరిచయ మయ్యాక కాస్త కాలక్షేపం అవుతూంది. అసలే నేను ఎక్కువ మాట్లాడే

రుజువైన పామోలివ్ పద్ధతితో మీ శిరోజాలను సౌందర్యవంతం చేసుకొనండి

పామోలివ్ పెర్ఫ్యూమ్డ్ కోకొనెట్ హెయిర్ ఆయిల్...

మీ జుత్తును పోషిస్తుంది నిడువైన. ఒత్తుగావున్న జుత్తు పామోలివ్‌తో సహజంగా అమరుతుంది మనోహరమైన మూడు సువాసనలతో దొరుకుతుంది — గులాబి, లవెండర్ మల్లె.

పామోలివ్ కోకొనెట్ ఆయిలు షాంపూ...

ప్రఖ్యాత పద్ధతితో ప్రశస్తమైన కొబ్బరి నూనెతో ప్రత్యేకంగా తయారు చేసినది. దీనిని ఉపయోగిస్తే జుత్తుకు కొత్త అందం సమకూడుతుంది. పామోలివ్ యొక్క అపారమైన పరిపోషక సురగ మీ జుత్తును తలమీది చర్మాన్ని చక్కగా పరిశుభ్రపరుస్తుంది. మీ జుత్తు కుసుమ కోమలంగా ఆరోగ్యంగా పెరుగుతుంది.

అధునాతన భారతీయనారులు శిరోజసౌందర్యం కోసం పామోలివ్ ఎంచుకొంటారు

దానిని. అలాంటి నన్ను మాట్లాడకుండా ఉండమనడం కంటె వేరే శిక్షం లేదు. చిన్నప్పుడు మా అన్నయ్య అనేవాడు, అయిదు నిముషాలు మాట్లాడకుండా వుండ్పో చూద్దామని ఊహు. మన తరం అయ్యేది కాదు" అంది పద్మ నవ్వుతూ

"అయితే ఫరవాలేదు మా యింట్లో అందరూ అదే వైపు" అన్నాడు శ్రీధర్ పద్మ వైపు చూస్తూ.

తర్వాత చాలసేపు కబుర్లు చెప్పుకున్నారు కబుర్లలో పడి కాలాన్ని మరచిపోయారు. చీకటి పడింది "చాలసేపయింది ఇంక నేను వెడతాను" అంటూ పద్మ లేచింది "మీ ఇల్లు దగ్గరేనా ?" అన్నాడు శ్రీధర్

"మరీ దగ్గర కాదు దూరమనే చెప్పాలి" అంది పద్మ

"పదండి. మిమ్మల్ని ఇంటివరకూ సాగనంపుతాను" అంటూ లేచాడు శ్రీధర్

"నేను వెళ్లగలను భయంలేదు" అంది పద్మ

"కారులో డ్రాప్ చేస్తాను రండి మిమ్మల్ని ఇంటిదగ్గర దిగపెట్టకపోతే ఇందు రాత్రికి నన్ను నిద్రపోనివ్వదు" అంటూ లేచి వెళ్లాడు ఇంక పద్మ ఊరుకుంది

కారు ఇవతలికి తీసి, ముందు తలుపు తెరిచాడు పద్మ వచ్చి కూర్చుంది కారు మెల్లగా పోతూంది పద్మ బయటికి చూస్తూ కూర్చుంది "ఏవిటి, ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు? ఏవిటాలోచిస్తున్నారు ?" అన్నాడు శ్రీధర్

"అబ్బే ఏంలేదు" అంది పద్మ

"మీ సబ్జక్టు బోటనీ కదా మా ఇందూ అంతే నేను చాలమందిని చూస్తున్నాను లేడీస్ ఎందుకో బోటనీ జూఆలజీ ఈ సబ్జెక్ట్సు ఎక్కువ యిష్టపడతారు "

"సరే మా చదువంటే అసలే పక్షపాతం" అన్నాడు శ్రీధర్ నవ్వుతూ

"ఇప్పుడదేం లేదులెండి మీ చదువులో కూడా ఇప్పుడు లేడీస్ ఉన్నారుగా" అంది ఇంతలో పద్మ ఇల్లు వచ్చింది

"రండి లోపలికి అమ్మని, తమ్ముడిని పరిచయం చేస్తాను "

"ఎందుకులెండి ? ఇంకొకసారి వస్తాను "

"ఇప్పుడు రండి కొంచెంసేపు కూర్చుని వెడుదురుగాని "

లోపలికి రాక తప్పలేదు శ్రీధర్‌కి లోపల హాల్లో పద్మ తల్లి ఏదో కుట్టుకుంటుంది తమ్ముడు రేడియో సిలోన్‌లో నిమగ్నుడయ్యాడు

"అమ్మా, ఈయన ఇందిర అన్నయ్య శ్రీధర్ అసిస్టెంట్ ఇంజనీర్ " "ఈవిడ మా అమ్మ " అంటూ పరిచయం చేసింది

కొంచెంసేపు కూర్చుని వెళ్లిపోయాడు శ్రీధర్

సెలవలు కనుక పద్మ, ఇందిరలకి కాలేజీలేదు శ్రీధర్ సెలవులో ఉన్నాడు అందువలన తరుచుగా కలుసుకునేవారు సినిమాలు, షికార్లు, చర్చలతో కాలం గడిపేవారు వాళ్ల సంభాషణలో కృశ్చేవ్ దగ్గర నుంచి దేవానంద్ వరకూ, అన్ని విషయాలూ దొర్లేవి ఎక్కువగా పద్మ, శ్రీధర్ వాదించుకునేవారు. ఇందిర ఇద్దరి వాదనలూ వింటూండేది అప్పుడప్పుడు తన అభిప్రాయాలు కూడ చెప్పేది. **శ్రీధర్‌కి ప్రతి విషయంమీద స్థిరమైన అభి**



పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ,మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగామేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము,ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు,మార్పులు,ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1.25న పై. లకు మాత్రము. వి. పి గా పంపగలము (వి పి ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము వివరములు మా పూచీపైనపంపబడును మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించండి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY

మీకు చాలా ఉపయోగం

పటిక వేడి చేసి తేలు కుట్టినచోట అంటించితే వెంటనే బాధపోతుంది నిత్య జీవితాని కుపయోగించే ఇలాంటి 200 అద్భుత రహస్యాలు 'చేతి నులు' పుస్తకంలో వున్నాయి ని చౌకగా మంచి బలానికి, పిప్పపంటి పోటుకి, మొటిమలకు, మూత్రశంఖకు, శరీర నొప్పులకు, నరాలబలహీనతకు, గుండె బలానికి, వాతాన్ని పోగొట్టేవి, ఇలాంటి వెన్నో సులువుగా స్వంతంగా చేసుకొనే పద్ధతులున్నాయి. ఇంకా అత్తర్లు, తల నూనెలు, సబ్బు, స్నో, టూత్ పేస్టు,పౌడరు మొదలైనవన్నీ చేసే పద్ధతు లున్నాయి "చేతిపనులు" అనే ఈ పుస్తకం చాలఉపయోగమైనదిగా ఉన్నదని 3-8-52 న ఆంధ్రప్రభ వ్రాసింది. వెల రు 3-50 న పై. పోస్టుఖర్చులు ఉచితం ఇది క్రిందిచోటమాత్రమే దొరుకును దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర కు వ్రాస్తే వి. పి. పోస్టు లో వెంటనే మీకుకూడా ఒక పుస్తకం పంపబడును.

SWA TIK

పామోలీవ్ లవెండర్

హుందాగాను...అందముగాను...
వుండు మనోహరముగు సువాసన!

ఇవి యిప్పుడు మీకు పామోలీవ్
టాల్కులో లభించును. కొంచెము
పామోలీవ్ లవెండర్ మీ చర్మము
మీద చల్లుకొన్నచో, ఉత్తేజపరచే
సువాసన మీ చుట్టూవెదజల్లును.
పామోలీవ్‌ను వాడి ఎల్లప్పుడూ
తాజాగాను, ఆహ్లాదముగాను వుండండి.

పామోలీవ్ డీలక్సు-17 విదేశీ సువాసనలుగల మిశ్రమము

PT. G 6. TEL

కన్నెల కలలు

ప్రాయా లుండేవి పద్మ ముందు ఎంత వాదించినా చివరకు శ్రీధర్ అభిప్రాయం వైపే మొగ్గవలసి వచ్చేది అతడి అభిప్రాయాలు విస్ఫారిత నేత్రాలతో వింటుండేది పద్మ అతడి విజ్ఞానాన్ని మనస్సులోనే మెచ్చుకునేది శ్రీధర్ ఎక్కడా వెకిలిగా ప్రవర్తించేవాడు కాడు. అమ్మాయి కనిపిస్తే అష్టవంకరలూ తిరిగే మగవారినే ఎక్కువగా చూసిన పద్మ శ్రీధర్‌ని చూసి మెచ్చుకుంది. మర్యాదస్తు డనుకుంది.

ఒకరోజున బీచ్ ప్రోగ్రాం వేసుకున్నారు పద్మ ముందుగా వచ్చింది ఇంకా ఇందిర, శ్రీధర్ రాలేదు. అందంగా అలంకరించుకుని తిరుగుతున్న జంటలనీ, ఇసుకలో పిచ్చుకగూళ్ళు కట్టుకుని ఆనందిస్తున్న పిల్లలని చూస్తూ కూర్చుంది పద్మ. అలా కూర్చున్న పద్మ ఆలోచనలు స్నేహితురాళ్ళమీదకి వెళ్ళాయి. అతి సున్నితమైన మనస్సు కావేరిది. దానికి రాతి గుండెవాడు దొరికాడు. జీవితం గురించి చాల వూహించింది. అందుకే ఆశలన్నీ పేకమేడలా కూలిపోయాయి. శశి మొదటి నుంచీ మధు మీద ఆశలు పెట్టుకుంది. తాము కలిసి చదువుకున్న రోజుల్లో దానిని ఎంత ఏడిపించేవారని! అతను దానిని మోసంచేసి ఎవరినో చేసుకున్నాడు. లక్ష్మి ముందునుంచీ ఎక్కువగా వూహించుకుంటూ కూర్చోలేదు. తనకు దేవుడిచ్చిన జీవితాన్ని నిర్భయంగా ఈదుతూంది. అదే నయం వాళ్ళిద్దరికంటె. వాళ్ళందరి జీవితాలు చూశాక తనకి అసలు పెళ్ళి చేసుకోకూడ దనిపిస్తూంది. తన జీవనోపాధికి లోటు లేకుండా సంపాదించుకుంటోంది. ఈ జీవితం బాగానే ఉందనిపిస్తోంది. కాని అమ్మ ఒత్తిడి ఎక్కువగా ఉంది ఈమధ్య. తన ఆరోగ్యం బాగలేదు కనుక, తండ్రి అసలు లేరు కనుక పద్మ పెళ్ళి అయితేనే తనకి మనశ్శాంతి అంటూ గొడవ పెడుతూంది. తను ఎంత హాయిగా ఉన్నా జీవితంలో భాగస్వామి లేకపోవటం లోటేనట! ఆలోచనలతో సతమత మవుతున్న పద్మకి వస్తున్న శ్రీధర్ కనిపించాడు. వచ్చి పద్మకి కొంచెం దూరంలో కూర్చున్నాడు.

"ఇందిర రాలేదేం?" అనడిగింది పద్మ.

"తల నొప్పిగా ఉందని రాలేదు."

ఎప్పుడూ నవ్వుతూవుండే శ్రీధర్ గంభీరంగా ఉండడం గమనించి "అలా ఉన్నారేం" అడిగింది పద్మ.

"ఎలా ఉన్నాను?" అని నవ్వి "సెలవు అయిపోతూంది. ఎల్లుండి వెళ్ళిపోవాలి. మీ పరిచయంతో యీ నెల రోజులు చాలా సరదాగా గడిచిపోయాయి. మరిచిపోలేను. యీ రోజులు" అన్నాడు పద్మ కళ్ళల్లోకి చూస్తూ.

"ఇంట్లోవాళ్ళని వదిలి వెళ్ళాలంటే బాధగా ఉందా?" అంది.

"కాదు. వాళ్ళకంటే ఎక్కువగా హృదయంలో ముద్ర వేసుకు కూర్చున్న వ్యక్తిని వదిలి వెళ్ళాలంటే బాధగా ఉంది?" అన్నాడు

"ఎవరా వ్యక్తి?" అంది పద్మ ఆశ్చర్యంగా

"చూడండి ఇలాంటి విషయాలలో నిర్మొహమాటంగా ఉండాలి. మిమ్మల్ని మొదటిసారి చూసి

నప్పుడే మీలాంటి వ్యక్తి కోసమే నేను ఎదురు చూస్తున్నా ననిపించింది మీ పరిచయంతో నా కోరిక బలపడింది నెల రోజునుంచీ నన్ను చూశారు కదా నా గురించి అంతా తెలుసుకునుంటారు నన్ను పెళ్ళిచేసుకోవడం మీ కిష్టమేనా ?" సూటిగా చూస్తూ అడిగాడు శ్రీధర్

బిత్తరపోయింది పద్మ ఈ ప్రశ్న తనూహించ నిది. ఏం జవాబు చెప్పాలో తెలియదు ఆ యువ కుడిని ఆ దృష్టిలో తనెప్పుడూ చూడలేదు "క్షమించాలి పెళ్ళంటే నాకు కొన్ని అభిప్రాయా లున్నాయి" అంది మెల్లిగా తల దించుకుని.

"ఏమిటవి, చెప్పండి నిర్మొహమాటంగా నేనేం అనుకోను"

"పెళ్ళి అన్నది నిండు జీవితానికి సంబంధించిన సమస్య ముందు ఇది వినండి" అంటూ కావేరి, లక్ష్మి, సుశీల జీవితాల గురించి చెప్పింది "వాళ్ళ ముగ్గురిలో ఎవరూ సుఖపడడంలేదు అందుకే నాకు పెళ్ళంటే భయం నా జీవితం మాత్రం అంతకంటే ఆనందంగా గడుస్తుందని ఎలా అనుకోను ? నన్ను పెళ్ళి చేసుకునేవాడు నన్ను మనస్ఫూర్తిగా ప్రేమించా లనుకోవడంలో అత్యాశ లేదనుకుంటాను" అంది.

"ఒకరి జీవితం దుఃఖమయం అయిందని మిగి లిన అందరూ సుఖాన్నాశించకుండా ఉండిపోతారా ? వివాహం జీవితంలో తప్పనిసరి కదా ? స్త్రీకి పురు షుడు, పురుషుడికి స్త్రీ తోడునీడ మిమ్మల్ని పూజాప్రసూనంలా కళ్ళ కద్దుకుని ఆరాధిస్తాను నన్ను నమ్మండి" అన్నాడు శ్రీధర్.

"ఆలోచించుకుని చెబుతాను"

"బాగ ఆలోచించే చెప్పండి రేపు నాకు మీ నిర్ణయం తెలియచేయండి ఇందులో నిర్బంధ మేమీ లేదు. మీకు వరుడు కావలసిన అర్హతలు నాలో ఉంటేనే అంగీకరించండి" అన్నాడు.

పద్మ మాట్లాడకుండా కూర్చుంది

కొంచెం సేపయిన తరువాత "ఇక పోదామా" అన్నాడు లేస్తూ పద్మ కూడా లేచింది తను వెళ్ళి కారు తలుపు తెరిచి, ఆమె ఎక్కిన తరువాత తనూ కూర్చుని కారు స్టార్ట్ చేశాడు మధ్యలో ఎవరూ మాట్లాడలేదు. పద్మ ఇల్లు వస్తుందనగా శ్రీధర్ అన్నాడు "ఫలితం ఎలాగున్నా మన స్నేహా నికి అడ్డు రానీయకండి కనీసం స్నేహితులుగా విడిపోదాం" అన్నాడు

"ఆ విషయం కోసమని స్నేహితులని వదులు కునేంత అనాగరికురాలిని కాదు"

"చాల థాంక్స్"

పద్మ ఇల్లు వచ్చింది దిగి "వస్తానండీ" అంది.

"గుడ్‌నైట్ !"

కారు కనుచూపుమేర దాటేంత వరకూ గేట్ దగ్గరే నిలబడి, లోపలికి వెళ్ళింది పద్మ.

"పద్మా, ఇంకా ఎంతకాలం ఇలా ఉంటావు ? నామాట విని పెళ్ళి చేసుకో నీకు పెళ్ళిచేస్తే కాని నాకు శాంతి ఉండదు తర్వాత మేమయినా చింత ఉండదు" అని ప్రారంభించింది పద్మ తల్లి, పద్మ భోజనం కానిచ్చి హాలులోకి వచ్చి కూర్చో గానే

"సరేనమ్మా. చేసుకుంటాను. ఎవరిని చేసుకో మంటావు ?" అని నవ్వుతూ అడిగింది పద్మ

"ప్రతి విషయాన్నీ అంత తేలికగా తీసేయకు. నేను తమాషాకి చెప్పడంలేదు. బాగా ఆలో చించుకో. ఆడది ఒంటరిగా బ్రతకగల్గిన పరి స్థితులు మన సంఘంలో లేవు అందుకని నీకు ఒక అండ కావాలి తప్పదు అది ఎప్పుడో చేస కునే దానికంటే ఇప్పుడే చేసుకుంటే నాకు తృప్తి మిగులుతుంది బాగ ఆలోచించుకో."

"సరేనమ్మా నువ్వు చెప్పినట్లే వింటాను వరా న్వేషణ కూడ నీదే బాధ్యత" సాధ్యమైనంత గంభీరంగా అంది పద్మ

"ఇందిర అన్న శ్రీధర్ లేడూ, అతనిని చేసుకో అతనికి నిన్ను చేసుకోవాలనుందిట సాయంత్రం అతని అమ్మ, నాన్నగారు వచ్చార ఈ విషయం మాట్లాడ దామని వాళ్ళందరికీ కూడా ఇది ఇష్టమే బుద్ధిమంతుడు, మంచి ఉద్యోగస్థుడు నాకైతే ఇష్టమే యీ సంబంధం. మరి నీ అభి ప్రాయం చెప్పు".

అటు తల్లితండ్రులని పంపించి, అతను తన అభిప్రాయం తెలుసుకుందుకు వచ్చాడన్నమాట.

"నన్ను కొంచెం ఆలోచించుకోనీయమ్మా !"

"అలాగే. బాగా ఆలోచించ కుని చెప్పు"

ఒకానొక్క పాలసీదారుకి భీమాసంస్థనుంచి వచ్చిన ఉత్త రంలో ఇలావుంది :

"మీ సొమ్ము అంతా ఒకే మొత్తంగా మీమరణకాలంలో మీకు అందజేయబడుతుంది. మీకుకూడా ఈశ్రద్ధతేనచ్చుతుం దనుకుంటున్నాము."

గిరిజాశంకర్ (బొంబాయి)

ఆ రాత్రి పద్మకి చాలసేపు వరకూ నిద్ర పట్టలేదు. అమ్మ అన్నట్లు ఇంక తను గృహస్థా శ్రమం స్వీకరించడం మంచిదేమో ! ప్రస్తుతం సాంఘిక పరిస్థితుల దృష్ట్యా చూస్తే స్త్రీ ఒక అండ లేకుండా బ్రతకడం కష్టం దూర ప్రాంతాల నుంచి వచ్చి ఒంటరిగా ఉంటూ తనతో పాటు పని చేస్తున్న మీనాక్షి ఎంత గొడవ పెట్టేదీ రాత్రుళ్ళ తలుపులు తట్టేవారని, పొద్దున లేచి చూసేసరికి ఏ కిటికీలోనో 'ప్రేయసీ అంటూ ప్రారంభించి రాత్రి ఫలానా చోటుకి రాకపోతే చంపేస్తానంటూ బెదిరించే ఉత్తరాలు ఉండేవని చెప్పుకుని ఏడిచేది చివరికి గాభరా ఎత్తి ఉద్యోగం వదులుకుని వాళ్ళ వూరు వెళ్ళిపోయింది. అందుకని తనకి రక్షగా ఒకళ్ళు ఉండాలి ఆ ఎవరో శ్రీధర్ ఎందుకు కాకూడదు ! అందగాడు, విద్యా వంతుడు, సంస్కారం కలిగినవాడు. అన్నిటికీ మించి తనను ప్రేమించినవాడు తర్వాత కూడ ఈ ప్రేమ నిలుపుకుంటాడా లేదా అన్నదే ప్రశ్న. కాని యీ ప్రశ్న ఎవరి విషయంలో అయినా కలిగేదే అది తన అదృష్టాన్ని బట్టి ఉంటుంది. "నన్ను నమ్మండి మిమ్మల్ని పూజాప్రసూనంలా చూసుకుంటాను" అన్న శ్రీధర్ మాటలు గుర్తుకు వచ్చాయి మిగిలినది తన అదృష్టం ఎలా ఉంటే అలాగ జరుగుతుంది రేపు అమ్మకి తన అంగీ కారం తెలియపరచాలి అనుకుంది. తను అంగీక రించినట్లు తెలిస్తే శ్రీధర్ ఏమనుకుంటాడో ! రెక్కలు కట్టుకుని తన ముందు వచ్చి వాలతా డేమో !

* * *

మర్నాడు పద్మ, తల్లికి తన అంగీకారం తెలియ జేసింది తల్లి మహదానందపడిపోతూ శ్రీధర్ తల్లి తండ్రులకి కబురంపింది ఆ సాయంత్రం జాజి పందిరి దగ్గర కూర్చుని చదువుకుంటున్న పద్మ కారు హారన్ విని తలెత్తి చూసింది. పరు గెత్తుతూ వస్తున్న ఇందిర, వెనకాల చిరునవ్వుతో శ్రీధర్ ! పద్మ తల దించేసుకుంది

"వదినా !" అరుచుకుంటూ వచ్చింది ఇందిర.

"అన్నయ్య బీచ్‌కి వెడదా మంటున్నాడు. త్వరగా తయారవు భయపడకు, నేనేం మీతో రానులే నన్ను మధ్యలో నా స్నేహితురాలి ఇంటిదగ్గర డ్రాప్‌చేస్తే చాలు. అయినా ఇదేం మర్యాదమ్మా, ఇంటికి వచ్చిన వాళ్ళని, అందులో ముఖ్యంగా ఆడ బడుచుని కూర్చోమనన్నా అనరూ ! ఆడబడుచంటే అర్ధ మొగుడు తెలుసా ?" ఇందిర ఫులుస్టాప్ లేకుండా మాట్లాడేస్తోంది.

"కూర్చోండి మర్యాద చేయనందుకు ఈ దీను రాల్ని మన్నించండి సరే కాని, అర్ధ మొగుడు గారూ, మీ తలనొప్పి తగ్గిందా ?"

"తలనొప్పా, నాకా ! ఓహ్ అదా. అన్నయ్య మీతో ఏకాంత సమావేశాన్ని కోరాడు అంత పెద్ద అన్నయ్య డీలా పడిపోవడం చూసి, జాలిపడి, నేను రాలేదు అంతేకాని, నాకు తలనొప్పి లేదు. ఏంలేదు" అంది ఇందిర నవ్వుతూ

శ్రీధర్ కళ్ళు పద్మమీదే ఉన్నాయి మాట్లాడ కుండా వదినా, ఆడబడుచుల సంభాషణ వింటు న్నాడు

కాఫీలు అయిన తరువాత ముగ్గురూ బయలు దేరారు మధ్యలో ఇందిర దిగిపోయింది

"నువ్వు అంగీకరిస్తావో, నిరాకరిస్తావో అని నేను ఎంత మథనపడ్డానో తెలుసా ? "రాత్రంతా నిద్ర లేదు" అన్నాడు శ్రీధర్ పద్మవైపు ఆప్యా యంగా చూస్తూ. "నేను అంగీకరించానని ఎవరు చెప్పారు ? ఎప్పుడూ సిమ్మెంటు, యిసుకతో మునిగి తేలేవాళ్ళని ఎవరు చేసుకుంటారు బాబు ?" అంది పద్మ.

"ఓహ్ ,ఇదొకటా ! నువ్వు కాదంటే నిన్ను ఎత్తుకుపోయి రాక్షస వివాహం చేసుకుంటాను తెలుసా ?"

రెండు రోజుల తర్వాత శ్రీధర్ వెళ్ళిపోయాడు. అతనిని సాగనంపడానికి పద్మ, ఇందిర ఇద్దరూ స్టేషనుకి వెళ్ళారు

"మళ్ళా నేను వచ్చేటప్పటికి బుంగ మీసాలు పెంచుకుని రమ్మంటావా, పద్మా ?" అన్నాడు శ్రీధర్ అల్లరిగా

"నాకు అంతంత మీసాలవాళ్ళని చూస్తే భయం బాబు" అంది ఇందిర

"అయితే నీకు తప్పకుండా ఒక సింగ్‌ని తీసుక వస్తాలే" అన్నాడు శ్రీధర్

రైలు కదిలిపోయింది పద్మ, ఇందిర కొంచెం సేపు చూసి బయటికి నడిచారు.